తేదీ 31.08.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్,

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

ముఖ్యాంశాలు

1. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో రాష్ట్రంలో గత 24 గంటల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

2. రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర తెలియజేసింది.

3. కొత్తగా చేపట్టే పర్యాటకరంగ ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

4. హైదరాబాద్ నగర ప్రతిష్టను పెంచేలా, GHMC పరిధిలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు.

**WEATHER UPDATE**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో రాష్ట్రంలో వర్షాలు గత 24 గంటల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల వల్ల పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు నీట మునిగాయి. ఈ ఉదయం నుంచి చాలా చోట్ల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబుబ్ నగర్ తో పాటు నిజమాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అండ్ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

**HYD:** హైదరాబాద్ లో తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షంతో పలు చోట్ల రోడ్లు జలమయమయ్యాయి. ఖైరతాబాద్, మెహిదీపట్నం, మలక్ పేట, దిల్ సుఖ్ నగర్, హయత్

నగర్, వనస్థలిపురం,బంజారాహిల్స్, లక్డీకాపూల్, నాంపల్లి, కోఠి, అమీర్‌పేట, పంజాగుట్టలో వర్షం కురుస్తున్నది.

WGL: వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుండి అన్ని మండలాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల్లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 45.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని జిల్లా ప్రణాళిక అధికారి డా. జీవరత్నం వెల్లడించారు. ఈ రోజు కూడా వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

SRPT: సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నిన్నటి నుంచి వర్షం కురుస్తోంది. జిల్లాలోని 23 మండలాల్లో వర్షం కురవగా, హుజూర్ నగర్, మద్దిరాల, తిరుమలగిరి, చిలుకూరు మండలాల్లో 30మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. దొండపాడు లో ఎర్రవాగు పొంగడంతో దొండపాడు మెయిన్ రోడ్డు పైకి వరద నీరు వచ్చింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హుజూర్నగర్ -గుడిమల్కాపురం బ్రిడ్జి పై నుండి వాగు పొంగిపొర్లుతుంది.

NLG: నిన్న రాత్రి నుంచి నల్లగొండ జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. మిర్యాలగూడ, అడవిదేవుల పల్లి మండలాలలో 16 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాగుల దగ్గరకు వెళ్లొద్దని కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.

KMM: ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఈ ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి.

YGT: యాదగిరిగుట్టలో నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలతో కొండపై ఆలయ పరిసరాలు జలమయం కావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

RC: రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిన్న రాత్రి నుంచి ఓ మోస్తారు వర్షం కురిసింది. వేములవాడలో 35.3 మిల్లీ మీటర్లు, చందుర్తిలో 16.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

AP: అటు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో కూడా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. విజయవాడలో కొండచరియలు విరిగిపడటంతో ఒకరు మృతి చెందగా మరో నలుగురు గాయపడినట్లు తెలుస్తోంది.

## NAGARATNA-IMD

బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర తెలియజేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న, ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

## WATER LEVELS

కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో జూరాల జలాశయం నుంచి శ్రీశైలానికి 3.27 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. దీంతో 9 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. మరోవైపు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తుందటంవతో ప్రాజెక్టు 26గేట్లు ఎత్తి, నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 2లక్షల 85 వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా అంతే నీటిని గేట్లు ఎత్తి, విద్యుత్ ఉత్పాదన ద్వారా బయటకు వదులుతున్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి నుంచి గాయత్రి పంప్ హౌస్ ద్వారా 6300, మానేరు, ములవాగు ద్వారా 3100 క్యూసెక్కుల వదరద నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. కొత్తగూడెం జిల్లాలోని జలాశయానికి భారీగా వరద నీరు వస్తుండటంతో 3 గేట్లు ఎత్త 8వేల క్యూసెక్కుల నీటిని ఎగువకు వదులుతున్నారు. మరోవైపు జిల్లాలో కురుస్తునన వర్షాలకు సింగరేణి డిసిల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.

## CM TOURISM:

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి కోసం రాష్ట్ర ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంది. పర్యాటక రంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ... పర్యాటకంలోముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకొని, మన రాష్ట్రానికి అనువుగా ఉన్న వాటిని అనుసరించాలని సూచించారు. హరిత హోటళ్లు, వసతి గృహాలు నిర్మించిడంతో వదిలేస్తే సరిపోదని, నిరంతరం వాటి నిర్వహణ మెరుగ్గా చేయటంతో ఉంటేనే పర్యాటకులను ఆకర్షిస్తాయని చెప్పారు. దీనికోసం కొత్తగా చేపట్టే ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ వెలుపల వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో మరో జూ పార్క్ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతగిరి ప్రాంతంలోని 200 ఎకరాల ప్రభుత్వ భూములను ఆరోగ్య పర్యాటక అభివృద్ధికి వినియోగించాలని నిర్ణయించారు. టీటీడీ తరహాలోనే యాదగిరి గుట్టలో కూడా బోర్డుకు స్వయం ప్రతిపత్తి ఉండేలా చట్ట సవరణ చేసి అభివృద్ధి చేయాలన్నారు. హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు.

## INTER

రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ లో చేరాలనుకునే వారికి రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు చివరి అవకాశం ఇచ్చింది. సెప్టెంబర్ 7 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు గడువును పొడిగిస్తూ ప్రకటన విడుదల చేసింది. అడ్మిషన్ కోసం పదో తరగతి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేయాలని సూచించింది.

## PASHU GANANA

రాష్ట్రంలో 21వ జాతీయ పశుగణన రేపటి నుంచి ప్రారంభం కానుంది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఈ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, ఇతర పెంపుడు పక్షుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారు. చివరిసారిగా 2019లో జరిగిన లెక్కింపులో 3 కోట్ల 26 లక్షల జీవాల వివరాలు నమోదు చేశారు. వీటితో పాటు పౌల్ట్రీలో 7 కోట్ల 99 లక్షల జీవులు ఉన్నట్లు నమోదు చేశారు.

GHMC -సిటీ కన్వర్జెన్సీ సమావేశం:

హైదరాబాద్ నగర ప్రతిష్టను పెంచేలా, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. ఈ ఉదయం వివిధశాఖల ఉన్నతాధికారులతో సిటీ కన్వర్జెన్సీ సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగర సమగ్రాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. నగర ప్రతిష్టను పెంచేలా పెద్ద యెత్తున మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు.నగర అభివృద్ధి ప్రాతిపదికగా పలు నూతన ప్రతిపాదనలనూ ఈ సమావేశం పరిశీలిస్తోంది. రోడ్లు భవనాలు, మెట్రో రైలు, విద్యుత్, జాతీయ రహదారులు, ట్రాఫిక్, వాటర్ వర్క్స్, HMDA, రెవెన్యూ శాఖల అధికారులు హాజరయ్యారు. ---MSL

NIRMAL

నిర్మల్ జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. నిన్న సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

LIC:

రక్త దానంతో సమాజానికి అందిస్తున్న సేవలకుగాను LIC సంస్థ, చిరంజీవి బ్లడ్ బ్యాంకుకు 52 లక్షల రూపాయిల విలువైన వైద్య పరికరాలు, ఒక వ్యానును అందజేసింది. LIC జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ చిరంజీవి బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ Dr మాధవి కి ఈ పరికరాలను అందించారు. సినీ నటుడు చిరంజీవి 1998 లో ప్రారంభించిన ఈ బ్లడ్ బ్యాంక్ పది లక్షల యూనిట్ల పైగా రక్తన్నీ, పదివేలకు పైగా కంటి కార్నియాను సేకరించి అవసరం అయిన వారికి అందించిందనీ,ఈ సేవలను గుర్తించి, వారికి ఉపయోగపడే వైద్య పరికరాలు, వ్యాన్ ను అందించడానికి ముందుకు వచ్చినట్లు పునీత్ కుమార్ వెల్లడించారు.

**PALLAM RAJU**

తన సోదరుడు ఆనంద్ కు చెందిన స్పోర్ట్స్ విలేజ్ ని హైడ్రా అక్రమంగా కూల్చేసిందని కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు ఆరోపించారు. అన్ని అనుమతులతో 7 ఎకరాలు లీజుకు తీసుకుని ఈ నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. 2015 నుంచే ఈ స్పోర్ట్స్ విలేజ్ నిర్వాహణలో ఉందని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా బృందం కూల్చివేయడం భాదించిందని ఆయన ఎక్స్ లో ఆవేదన వ్యక్తం చేశారు.

**JAGITYAL**

గణేష్ మండపాలను ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకుండ ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గణేష్ మండప నిర్వాహకులు తమ వివరాలను పోలీసు శాఖ వారు రూపొందించిన పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, డిజేను ఏర్పాటు కు అనుమతి లేదని ఎస్పీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**SOUTH CENTRAL RAILWAY**

వరంగల్ - కాజీపేట నాలుగో లైన్ నిర్మాణ పనులు నేపథ్యంలో సెప్టెంబర్- అక్టోబర్ మధ్యలో 94 రైళ్ల సేవలను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. 41 రైళ్లను వేరే దారిలో నడుపుతామని, మరో 27 రైళ్ల ప్రయాణ సమయాలను మార్చినట్లు పేర్కొంది. గోల్కొండ, శాతవాహన ఎక్స్ ప్రెస్, సికింద్రబాద్- గుంటూరు ఇంటర్ సిటీ, సికింద్రబాద్-కాగజ్ నగర్, విజయవాడ- సికింద్రాబాద్, భద్రాచలం రోడ్-బల్లార్ష తదితర రైళ్లు రద్దయిన సేవల్లో ఉన్నాయి.

## ASIFABAD

వాహనదారులు అన్ని రకాల ధృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని, అక్రమాలను నియంత్రించడానికి కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని బట్పల్లి, కాపువాడలో వందమంది పోలీస్ సిబ్బందితో ఈ తెల్లవారుజామున 3

గంటల నుండి 6 గంటల వరకు కార్డన్ సెర్చ్ నిర్వహించి, సరైన ధృవ పత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలను మూడు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

## SANGAREDDY

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిన్న రాత్రి సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, భోజనశాలను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి వెంకటయ్య సూచించారు.